నిందితుడిపై పోక్సో కేసు

ఎర్రగడ్డ, మార్చి 11: బోరబండ పీఎస్ పరిధిలో ఈనెల 8న జరిగిన 13 ఏండ్ల బాలిక అదృశ్యమైన ఘటన వెనుక ఉన్న అసలు విషయాన్ని పోలీసులు ఛేదించి, నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. నిందితుడు ఓ ప్రైవేటు స్కూల్‌లో టీచర్‌గా పనిచేస్తున్నాడు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. సోమవారం రిమాండ్‌కు తరలించారు. ఇదిలా ఉండగా.. బాధిత బాలిక తల్లిదండ్రులకు మద్దతుగా నిందితుడు పనిచేసే స్కూల్ వద్ద ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ధర్నా చేశారు. పాఠశాల యాజమాన్యంతో సమావేశమైన ఎమ్మార్పీఎస్ నాయకులు.. బాలిక కుటుంబానికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన

తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా'' తేదీ: **22-మార్చి - 2024న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం.** మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.

రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర. సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	శంషాబాద్, హైదరాబాద్	XXXXXXXXXXX9959	అనిల్ ముకుంద తమనే	163831	25-ఫిబ్రవరి-24	51.800	43.600
2	వనస్థలిపురం HYD TG	XXXXXXXXXXX5420	కొల్లూరు నవ్య శ్రీ	81821	25-ఫిబ్రవరి-24	21.900	21.400
3	రోడ్ నం.2, బంజారాహిల్స్, HYD	XXXXXXXXXXX3085	కలిదిండి వెంకట దశావతార వర్మ	40989	25-ఫిబ్రవరి-24	13.400	12.400
4	హైదరాబాద్	XXXXXXXXXXX4510	గోపాల్ బిరాదర్ ధనాజీ	300909	01-ఫిబ్రవరి-24	85.600	76.900
5	మెహిదీపట్నం, హైదరాబాద్	XXXXXXXXXXX4772	మహ్మద్ అల్తాఫ్	136736	01-ఫిబ్రవరి-24	43.200	38.300
6	దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్	XXXXXXXXXXX5510	సిద్దపెల్లి రాధ	85202	28-డిసెంబరు-23	23.500	20.000
7	రోడ్ నం.2, బంజారాహిల్స్, HYD	XXXXXXXXXXX4497	బోను చంద్రశేఖర్ రావు	53119	04-సెప్టెంబరు-23	9.400	8.800
8	శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్	XXXXXXXXXXX4588	భానవత్ శివ ప్రతాప్ నాయక్	38146	02-డిసెంబరు-23	7.600	7.400
9	సంజీవ రెడ్డి నగర్, HYD	XXXXXXXXXXX0770	అర్సిడ్ గురుదీప్ కుమార్	28220	25-ఫిబ్రవరి-24	9.600	8.300
10	తార్నాక	XXXXXXXXXXX2680	బొల్లు రామకృష్ణ	40847	27-జనవరి-24	14.600	14.300
11	ఎల్.బి.నగర్, హైదరాబాద్	XXXXXXXXXXX5515	ఎల్.నర్సిరెడ్డి	2025707	28-డిసెంబరు-23	676.300	592.000
12	చేవెళ్ళ	XXXXXXXXXXX0258	ఎస్నాపురం నవ్వీన్ గౌడ్	107764	25-ఫిబ్రవరి-24	30.800	27.500
13	దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్	XXXXXXXXXXX8524	షేక్ జహంగీర్	356584	15-జూన్-23	120.600	95.500
14	మెహిదీపట్నం, హైదరాబాద్	XXXXXXXXXXX0840	మహ్మద్ అలీమ్	79732	01-ఫిబ్రవరి-24	23.900	23.300
15	హయత్‌నగర్, హైదరాబాద్	XXXXXXXXXXX5404	ప్రేమ్ చంద్ సోలంకీ	1246495	16-జనవరి-24	529.600	413.300
16	బంజారాహిల్స్, హైదరాబాద్	XXXXXXXXXXX9429	రాజేశ్వరి అగర్వాల్	1757722	01-ఫిబ్రవరి-24	555.400	480.900
17	కుత్బుల్లాపూర్, హైదరాబాద్	XXXXXXXXXXX9106	మౌజాద్ అహ్మద్ మహ్మద్	159335	28-డిసెంబర్-23	50.200	40.800
18	కుత్బుల్లాపూర్, HYD, TG	XXXXXXXXXXX8409	సూర్యశ్రీ మొండల్	228725	27-జనవరి-24	58.400	56.500

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ. 12.30 గం. నుండి మ.3.30 గం. మధ్య** (సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://gold.samil.in (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను. **అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

రాచకొండ పోలీసు కమిషనర్ తరుణ్ జోషి

పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి అధికారులతో మాట్లాడుతున్న సీపీ తరుణ్ జోషి

బడంగ్‌పేట, మార్చి11:సమస్యాత్మక ప్రాంతాల్లో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని రాచకొండ పోలీసు కమిషనర్ తరుణ్ జోషి ఆదేశించారు. పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆయన సందర్శించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలపై పోలీసు అధికారులతో సమీక్షించారు. స్టేషన్ పరిసరాలు, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. సిబ్బంది పని విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఉపయోగపడే పలు రకాల మెలకువలను సిబ్బందికి తెలిపారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరుపై ఆరా తీశారు. సీసీ టీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. అధికారులు, సిబ్బందితో మాట్లాడి.. పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ సునీతా రెడ్డి, ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో కారు డ్రైవింగ్.. ప్రమాదం

డ్రైవర్‌తోపాటు మరో ముగ్గురిపై కేసు

జూబ్లీహిల్స్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ధ్వంసమైన కారు

బంజారాహిల్స్, మార్చి 11: మద్యం మత్తులో కారు నడపడంతో పాటు ప్రమాదానికి కారణమైన యువకుడితో పాటు కారులో ప్రయాణిస్తున్న మరో ముగ్గురిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన మల్లికార్జున్‌రెడ్డి, సంతోష్, అరవింద్‌తో పాటు మరో యువకుడు కలిసి ఆదివారం రాత్రి కొండాపూర్‌లో జరిగిన విశాల్ అనే స్నేహితుడి బర్త్‌డే పార్టీలో పాల్గొన్నారు. పార్టీ ముగించుకుని సోమవారం తెల్లవారుజామున కారులో జూబ్లీహిల్స్ రోడ్ నం. 45 మీదుగా వెళ్తున్నారు. పీకలదాకా మద్యం సేవించిన మల్లికార్జున్‌రెడ్డి అతివేగంగా కారు డ్రైవింగ్ చేయడంతో.. కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో పాటు బీభత్సం సృష్టించింది. కారు ముందు భాగం తుక్కుతుక్కయ్యింది. అదృష్టవశాత్తు ఆ సమయంలో ఇతర వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రమాదం గురించి తెలుసుకున్న జూబ్లీహిల్స్ పోలీసులు అక్కడికి చేరుకుని.. కారు డ్రైవింగ్ చేసిన మల్లికార్జున్‌రెడ్డితో పాటు అతడితో పాటు ఉన్న మిగిలిన ముగ్గురిని పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. బ్రీత్ అనలైజర్ పరీక్షలు చేయగా.. అందరు మద్యం సేవించినట్లు తేలింది. ఈ మేరకు ప్రమాదానికి కారణమైన మల్లికార్జున్‌రెడ్డితో పాటు మిగిలిన ముగ్గురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన పోలీసులు.. వారిని అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు.

మరణిస్తూ జీవించారు

గంగాధర అంజయ్య (ఫైల్)

యాస చిత్తరంజన్ రెడ్డి (ఫైల్)

ఖైరతాబాద్, మార్చి 11 : విధి వక్రీకరించి మృత్యువు కబళించినా.. అవయవ దానం ద్వారా వారు జీవించారు. కరీంనగర్ బోయినపల్లెకు చెందిన గంగాధర అంజయ్య (49) రాజన్న-సిరిసిల్ల జిల్లాలో ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 2న బైకుపై విధులకు వెళ్తుండగా, వాహనం అదుపుతప్పి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. దీంతో కుటుంబ సభ్యులు సోమాజిగూడలోని యశోద దవాఖానలో చేర్పించారు. చికిత్స అందిస్తున్న వైద్యులు 10న బ్రెయిన్ డెడ్‌కు గురైనట్లు నిర్ధారించారు. కుటుంబ సభ్యులను కలిసిన జీవన్‌దాన్ ప్రతినిధులు అవయవదానం విశిష్టతను వివరించగా, అందుకు అంగీకరించారు. ఆయన శరీరం నుంచి కాలేయం, రెండు మూత్ర పిండాలు, నేత్రాలను సేకరించారు. మరో ఘటనలో నల్గొండ జిల్లా కాకులకొండారంలోని డోనకల్ ప్రాంతానికి చెందిన యాస చిత్తరంజన్ రెడ్డి (28) డ్రైవర్‌గా పనిచేశారు. ఈ నెల 5న తీవ్రమైన తలనొప్పితో అపస్మారక స్థితిలో పడిపోగా, కుటుంబ సభ్యులు మలక్‌పేటలోని యశోద దవాఖానలో చేర్పించారు. చికిత్స అందించినా ఫలితం లేకపోవడంతో ఈ నెల 9న బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. జీవన్‌దాన్ చొరవతో అవయవదానికి కుటుంబ సభ్యులు ముందుకొచ్చారు. ఆయన శరీరం నుంచి కాలేయం, రెండు మూత్రపిండాలు, ఒక ఊపిరితిత్తిని సేకరించారు. అవయవదానికి సహకరించిన కుటుంబ సభ్యులను జీవన్‌దాన్ అభినందించింది.

ఆగి ఉన్న కారును.. ఢీకొట్టిన లారీ.. ఒకరి మృతి

బండ్లగూడ, మార్చి 11: ఆగి ఉన్న కారును ఓ లారీ ఢీకొట్టడంతో ఒకరు మరణించారు. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బోరబండకు చెందిన అనిల్ (40) అతడి స్నేహితులతో కలిసి గోవా వెళ్లేందుకు కారులో బయలుదేరారు. రాజేంద్రనగర్ అవుటర్ రింగ్‌రోడ్డు సర్వీస్ రోడ్డు వద్ద కారును ఆపారు. అదే సమయంలో వచ్చిన టస్కర్ ఆగి వున్న కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అనిల్ అక్కడికక్కడే మృతి చెందగా.. మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. వివరాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉన్నదని పోలీసులు తెలిపారు.

భార్య కాపురానికి రావడం లేదని..

మైలార్‌దేవ్‌పల్లి, మార్చి 11: భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపానికి గురైన భర్త ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్‌కు చెందిన మహ్మద్ నజీర్(30), రహీనాబేగం భార్యాభర్తలు. 11 ఏండ్ల కిందట వీరి వివాహం జరిగింది. వీరికి నలుగురు సంతానం. నజీర్ మద్యానికి బానిసయ్యాడు. దీంతో భార్యాభర్తల మధ్య గొడవలు మొదలయ్యాయి. నజీర్‌కు ఎంత చెప్పినా.. మద్యం అలవాటు మానుకోలేదు. దీంతో రహీనాబేగం తల్లిగారి ఇంటికి వెళ్లింది. అప్పటి నుంచి నజీర్ తీవ్ర మనస్తాపానికి గురై బాధపడుతున్నాడు. శాస్త్రీపురం రిజ్వాన్ కాలనీ ప్రాంతంలో ఉన్న తల్లి ఇంటికి వచ్చాడు. అర్ధరాత్రి వరకు మద్యం సేవించి.. అందరు నిద్రించిన తరువాత ఇంటి గేటుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం కుటుంబ సభ్యులు గమనించి.. మైలార్‌దేవ్‌పల్లి పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని శవ పంచనామా నిర్వహించి.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

BORE WELLS

★ శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

PACKERS & MOVERS

★ Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

PEST CONTROL

★ చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319766

GOLD FINANCE

★ మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319987

TRAINING

★ Acting Training Classes @ Film Nagar. Age: 16 years to 45 years. House wifes also can join. Film Nagar, Jubilee Hills, Hyderabad. Call: 9063634534. NT-328301

MEANS OLD AGE HOME

★ వృద్ధులు & భార్యాభర్తలు A/C & N/C అటాచ్డ్ బాత్‌రూమ్, మేడిపల్లి/ ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు. ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి మరియు 24/7 మెడికల్ సర్వీస్. ఫోన్: 7981467036, 9391039990, 9515474083. NT-311865

TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: ప్రతినెల కాశీ యాత్ర, 11/04 - కామాఖ్య; ★12/05, 26/05 - చార్‌ధామ్; ★02/07, 16/07 - నవదేవి అమర్‌నాథ్; ★25/04 - ముక్తినాథ్; ★11/04 - రామేశ్వరం @ 9908844377. NT-311964

PLOT FOR SALE

★ షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

★ కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

★ Plot for Sale Bhongir, Rajapeta Gandhamala, Mahabubnagar Bothpur, HMDA, YTDA DTCP, Farm Sites. EMI Avl. 9392333567 1 Week only. NT-320385

యాదాద్రి To భద్రాచలం హైవే

★ వరంగల్ హైవే భువనగిరి మండల్ HMDA లిమిట్స్‌లో గ॥కే॥ 4,499/- నియర్ 100 Ft. బస్ రోడ్, 16 మలబార్ మొక్కలతో, 24/7 సెక్యూరిటీ కాంపౌండ్‌వాల్, 5 గ్రా॥ Gold ఫ్రీ. లి॥ ఆఫర్: 7989909529. NT-320387

లాంచింగ్ ఆఫర్

★ బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

LAND FOR SALE

★ హైదరాబాద్ నుండి సర్నాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

FLAT FOR SALE

★ Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477. NT-327956

★ Flat for Sale 3BHK West Facing, 1400 Sft. Luxury Flat, Very Prime Location, 5th Floor, Fully Furnished, 24 hrs. Water, Lift, Car Parking @ Karmanghat. Ph: 7989431204. NT-328303

★ Luxury 2BHK Flats upto 1000 Sft. all Amenities. Sri Balaji Nilayam, Near Srikara Hospital, Peerzadiguda. 9848011755 / 9912211755. NT-319480

★ Saleem Nagar Deluxe Furnished Flat for Sale in 1st Floor also 2 Deluxe Flats in Fifth Floor. Cont: 9247531835. NT-319481

HOUSE FOR SALE

★ Independent House for Sale at Hyderguda, Attapoor, G+1, 200 Sq.Yds., Shivanagar, Near PVNR Express Way Pillar No. 154. Contact: 9581649523. NT-319770

★ కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

WANTED

jobs Apply Now!

★ Sales and Marketing for Branded Refractory Products. Qualification: Ceramic Engineering. Experience: Min. 2 years. Location: Hyderabad. Contact: 8667441404 / 9790007121. Mail id: babu@sriappenterprises.com NT-311640

★ డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు రూ. 25,000/- సంపాదించండి!! +91 9324912075కి కాల్ చేయండి. NT-00230

★ విజయ Electrical, Raniganj లో హెల్పర్స్ (M) మాత్రమే కావలెను. Q:10, ఇంటర్, డిగ్రీ రానిగంజ్, Sec-badకు 5 km దూరంలో ఉన్న వారికి ప్రాధాన్యత. ఫోన్: 8919482995. NT-5822

FIELD SUPPORT ENGINEERS

★ Hiring: Jetking Technologies (Ameerpet & Kukatpally) Field Support Engineers. Qlf: 10+2 H/W Related Course on Laptop and Desktops, Exp: 6m + above. Sal: 21K + Insu + Allow, Bike Must + Valid Licence. Contact: 9505342949, 9346968427. NT-319769

టైలర్స్ & కట్టింగ్ మాస్టర్స్

★ యూనిఫామ్స్, స్టిచ్చింగ్ చేయుటకు అర్జెంటుగా "టైలర్స్" మరియు "కట్టింగ్ మాస్టర్స్" కావలెను. మంచి రేటు ఇవ్వబడును. CMK యూనిఫామ్స్, న్యూ మారుతినగర్, కొత్తపేట్. ఫోన్: 9346127174, 9393109500. NT-319751

హౌస్ కీపింగ్

★ టోలిచౌకి మరియు పంజాగుట్టలో పని చేయుటకు హౌస్ కీపింగ్ లేడీస్ & బాయ్స్ కావలెను, SBN సెక్యూరిటీ సర్వీసెస్, పంజాగుట్ట. Ph: 9121949397, 8686847284. NT-311807

CHANGE OF NAME

★ I, GOLLA ANANTHA, S/o. GOLLA LASUMAIAH, R/o. 2-31/1, Chintalcheru, Medak, Telangana-502296. In my Aadhaar, PAN Card and Bank Account, my names mentioned as GOLLA ANANTHA (Correct) and in my Ration Card, my name mentioned as GOLLA AVANTHI (incorrect). The above mentioned names are one and belongs to me only. NT-319777

★ I, Ajay Bhushan Krishnamurthy R/o 3-6-12, Fno-104, Sethi Towers, Renuka Enclave, Rajbhavan Road, Somajiguda, Hyderabad-500082 have changed my minor daughter's name from Gaddam Inaya Reddy to Gaddam Inaya Ajay for all purposes. NT-10442

★ I, MADUL KARTHIK GOUD S/o M. Madhusudhan Goud, R/o 18-4-178, Aliyabad, Outside Aliyabad, Hyderabad-500053 has changed my name to MADUGULLA KARTHIK GOUD S/o MADUGULLA MADHUSUDHAN GOUD to rectify error in my passport bearing no. GO546073 for all future purposes. NT-319992

★ I, EMMADI UPENDER REDDY S/o. EMMADI VENKAT REDDY, Resident of H.No. 37-93/149/1, Madhura Nagar, Road No.5, Neredmet X Roads, Secunderabad - 500094, TS, Changed my Name and DOB from EIMMADI UPENDRA Reddy to EMMADI UPENDER REDDY and DOB from 09/12/1973 to 22/12/1973. affidavit Singed By advocate and Notary GV Rami Reddy. NT-319992

★ I, Areepu Rama Padma W/o Godavarthy Mahesh kumar R/o Flat No:402, Block -E, Aparna sarovar, kancha Gachibowli, Serlingampally, Rangareddy, Hyd-500046, TS, Changed my name from **Areepu Rama padma to Godavarthy padma** for all Future purposes. I hearby declare that **Areepu Rama Padma** and **Godavarthy Padma**, these both names are same. NT-327959

★ I, Thandra Keerthana W/o, T.arun R/o 7-4-287, Navajeevan Nagar, Ferozguda, have changed my name to **Sk.Shabana** D/o. Sk.Hamid Miya (as per 10th Memo) Vide Affidavit Dt. 21.02.2024. bfr Notary with immediate effect. NT-32978

LOST

★ I, Kothakonda Shekar, S/o.Kothakonda Sathaiah, R/o. H.No. 8-7-92/PNR/P-2/52/1, Road No.3, PNR Colony,Phase-2, L.B.Nagar, R.R.Dist I lost my passport bearing No. A2863185 while renovating my house in PNR Colony,Phase-2. If found call on 8341759647. NT-311864

★ I, Eedigi Sai Chandu Goud S/o. Venkataiah Goud R/o. 1-7-142/1, Fort House Apartment Flat No. 205, Golconda X Road, Musheerabad, Hyderabad-20, T.S. Have lost my Original Passport bearing No: U7470017 While carrying in my bag at Banjara Hills, if Found Plz: 9111211102 NT-96855

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ. 75/-

Cell: 9848077657

అత్తాపూర్, సికింద్రాబాద్ : 9182777202 | అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126 | బంజారాహిల్స్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125 | ఉప్పల్, తార్నాక : 9182777806 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777204
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209 | కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

'పది' పరీక్షలకు.. ఏర్పాట్లు చేయాలి..

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

జూబ్లీహిల్స్, మార్చి11: ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్‌లోని హరిహర కళాభవన్‌లో పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్, కస్టోడియన్స్‌తో నిర్వహించిన సమావేశంలో పాల్గొని.. 'పది' పరీక్షలపై దిశా నిర్దేశం చేశారు. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో.. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా నిర్వహించాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్, డిపార్ట్‌మెంట్ అధికారులు పరీక్షల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి రోహిణి, 361 మంది సూపరింటెండెంట్లు, 361 మంది డిపార్ట్‌మెంట్ అధికారులు, కస్టోడియన్స్ పాల్గొన్నారు.

తాగిన మైకంలో..

మహిళతోపాటు కానిస్టేబుల్‌పై దాడి.. కేసు నమోదు

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 11 : తాగిన మైకంలో హోటల్ నిర్వాహకురాలితోపాటు కానిస్టేబుల్‌పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించారు. కేపీహెచ్‌బీ కాలనీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు, సెక్టార్ ఎస్సై మౌనికా రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అర్జున్ థియేటర్ ఎదుట ఓ మహిళ హోటల్‌ను నిర్వహిస్తున్నది. ఆదివారం రాత్రి ఎల్లమ్మబండకు చెందిన రాజు యాదవ్ తాగిన మైకంలో ఆ హోటల్‌కు వచ్చి ఉచితంగా భోజనం పెట్టాలని డిమాండ్ చేశాడు. ఆ హోటల్ నిర్వాహకురాలు ఉచితంగా భోజనం పెట్టడానికి నిరాకరించింది. ఆగ్రహంతో కౌంటర్ సీటులో కూర్చున్న ఆమెపైకి రాజు యాదవ్ హెల్మెట్‌ను విసిరి, గొడవకు దిగాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసు కానిస్టేబుల్ శశికాంత్ హోటల్‌కు వచ్చి గొడవ వద్దని వారించగా.. అతడిపై కూడా రాజు యాదవ్ చేయి చేసుకున్నాడు. హోటల్ నిర్వాహకురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గోధుమకుంటలో హత్య

కీసర, మార్చి11: కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని గోధుమకుంట గ్రామంలో ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. కీసర పోలీసుల కథనం ప్రకారం.. ఒడిశాకు చెందిన బబ్లూ (26) స్థానిక కోళ్ల ఫారంలో పని చేస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన మరో వ్యక్తి కభీచంద్ర ప్రదాన్ కత్తితో బబ్లూ కడుపులో పొడిచాడు. గాయపడిన అతడిని స్థానికులు ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించగా.. అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోలీ